


# ఈకాలం వార్త
THE HONEST TELUGU DAILY




గురువారం 09-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :161 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల


# 31 సంస్థలు.. రూ.39,436 కోట్లు

## ఎస్ఐపీబీ సమావేశంలో పెట్టుబడులకు ఆమోదం

- పునరుత్పాదక విద్యుత్ పూర్తిగా వినియోగించాలి
- ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు
- వ్యవసాయ, ఆక్వా వ్యర్థాలతో ఉప ఉత్పత్తులు సృష్టించాలి
- ఎలక్ట్రానిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

: సీఎం చంద్రబాబు

ఈకాలం హైదరాబాద్



అమరావతి: రాష్ట్రంలో ఉత్పత్తయ్యే సౌరవిద్యుత్‌ను పూర్తిగా వినియోగించుకోవడంపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు అధికారులకు నిర్దేశించారు. రాయలసీమ జిల్లాల్లో భారీ ఎత్తున పునరుత్పాదక ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు. సచివాలయంలో మంగళవారం రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 16వ సమావేశం నిర్వహించారు. ఇందులో 31 సంస్థలకు సంబంధించి రూ.39,436.84 కోట్ల పెట్టుబడులను ఆమోదించారు. ఈ సమావేశంలో సీఎం మాట్లాడారు. 'పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం ఉంది. వాటి నుంచి వచ్చే విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్‌మిషన్ లైన్లు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం రాజస్థాన్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి జరుగుతున్నా పూర్తి స్థాయిలో వినియోగించుకోలేకపోతున్నారు.

# గ్యాస్ వినియోగదారులకు ఊరట

## దేశంలో వంటగ్యాస్ సరఫరాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన

ఈకాలం హైదరాబాద్



వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ పంపిణీ సజావుగా సాగుతోందని స్పష్టం చేసింది. పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం.. ప్రస్తుతం గ్యాస్ బుకింగ్ ప్రక్రియలో భారీ మార్పులు వచ్చాయి. సుమారు 96 శాతం బుకింగ్‌లు ఆన్‌లైన్ ద్వారానే జరుగుతుండటంతో పారదర్శకత పెరిగింది. వినియోగదారుల భద్రత , సరైన డెలివరీ కోసం వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానాన్ని ప్రభుత్వం కఠినంగా అమలు చేస్తోంది.వాణిజ్య రంగంలో కూడా ఎల్పీజీ వాడకం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా 5 కిలోల చిన్న సిలిండర్లకు సామాన్యుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం ఒక్క రోజులోనే లక్షకు పైగా చిన్న సిలిండర్లు అమ్ముడవుతున్నాయంటే వీటి అవసరం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

# రూటు మార్చి.. భారత్‌కు ఇరాన్ చమురు



# జూన్ 2న ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్..

# భూమిపూజ!

## ఎమ్మెల్యే, ఎంపి కృషితోనే సాధ్యమైందన్న సీఎం రేవంత్ రెడ్డి






**ఈకాలం, హైదరాబాద్** ఆదిలాబాద్ ఎయిర్పోర్ట్ కు జూన్ 2న భూమి పూజ చేయనున్నారు. అందుకోసం పూర్తి చేయాల్సిన ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ విషయంపై ఇటీవల ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టత ఇవ్వడంతో విషయం మరింత బలపడింది. నిండు సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపి గోడం నగేష్ కృషివల్లే ఎయిర్పోర్టు సాధ్యమైంది." అనడం చర్చాంశానియమైంది. మొత్తంగా ఏర్పోర్ట్ పనులు ప్రారంభమవుతాయనే స్పష్టత రావడంతో అధికార గణం ఆ దిశగా పనులు చేపడుతుంది. ఇన్నాళ్లు ఎర్ర బస్సుకే పరిమితమైందని అనుకున్న ఆదిలాబాద్ జిల్లాకు ఎయిర్పోర్ట్ రావడం పై జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై తీర్పు వాయిదా

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది.

### విమర్శలపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలి: పవన్



అమరావతి: రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు ఉంటాయని.. వాటిపై స్పందించడంలో ప్రజాస్వామ్య పంథాను అనుసరించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు.

# అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ నిర్మాణం.. డీపీఆర్ సిద్ధం



# సింగరేణి క్యాంటీన్ లకు  వంట గ్యాస్ సరఫరా చేయాలి



మణుగూరు ఏరియా ఇన్ చార్జ్ జి ఎం ఎం. శ్రీ రమేష్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు మణుగూరు ఏరియా సింగరేణి క్యాంటీన్లకు టీ టిఫిన్ భోజనాలకు అంతరాయం లేకుండా క్రమం తప్పకుండా వంట గ్యాస్ సరఫరా చేయాలనీ కోరుతూ మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు బుధవారం నాడు మణుగూరు ఏరియా ఇన్ చార్జ్ జి ఎం ఎం. శ్రీ రమేష్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి క్యాంటీన్లలో నామమాత్రపు రేట్లపై కార్మికులకు టీ టిఫిన్లు భోజనం అందజేస్తున్నారు మెజార్టీ కార్మికులు ఈ సదుపాయాలను ఉపయోగించుకుంటున్నారనీ, ఈ సేవను సంక్షేమంగా చూడాలి చూస్తున్నారు కూడా యుద్ధం నేపథ్యంలో మనదేశంలో కూడా వాటి ప్రభావంతో కమర్షియల్ గ్యాస్ పై ఆంక్షలు విధించారను డొమెస్టిక్ గ్యాస్ కొరత లేదని ప్రభుత్వమే ప్రకటిస్తున్న పరిస్థితి అయితే సింగరేణి క్యాంటీన్లకు  కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల సరఫరా లేకపోవడంతో భోజన సదుపాయం మరియు అల్పాహారం మరియు టిలపై  దీని ప్రభావం తీవ్రంగా పడిందనీ, ఏరియా సింగరేణి  యాజమాన్యం చొరవ చూపి  సింగరేణి క్యాంటీన్లకు గ్యాస్ సరఫరా అయ్యే విధంగా తగు చర్యలు చేపట్టాలని బొగ్గు మరియు ఓబి  ఉత్పత్తి ప్రక్రియకు దోహదపడే విధంగా సంక్షేమ సదుపాయం కొనసాగించాలని ఆవినతిపత్రంలో కోరినట్లు ఆయన  తెలిపారు.

# అచ్చంపేట పట్టణంలో సమ్మె బాటలో విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు

**– తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ పిలుపుతో విధుల బహిష్కరణ**




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ తెలుపుతూ అచ్చంపేటలోని ఆర్టిజన్ కార్మికులు తమ విధులను బహిష్కరించారు. 132/33 సబ్ స్టేషన్ లో పనిచేస్తున్నటువంటి కార్మికులందరూ నూటికి నూరు శాతం సమ్మెలో పాల్గొనడంతో విద్యుత్ నిర్వాహన పనులకు ఆటంకం ఏర్పడింది. విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు దిగడంతో అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. తమ సమస్యలు తేలే వరకు వెనక్కి తగ్గేది లేదని, సమ్మెను నిర్విరామంగా కొనసాగిస్తామని విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మరియు విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న స్నేహితుడికి ఆర్థిక సహాయం చేసిన సాదే రాజు

**– స్నేహానికి నిలువుటద్దం..అని కొనియాడిన స్థానికులు**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణానికి చెందిన రాజు అనే వ్యక్తి తన ఉదారతతో స్నేహానికి నిలువుటద్దంగా నిలిచి అందరి అభినందనలు పొందారు. తన చిన్ననాటి స్నేహితుడు అయిన గౌరీ ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలుసుకున్న రాజు అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన అనంతరం చికిత్స ఖర్చుల నిమిత్తం తన వంతు ఆర్థిక సహాయం గా 70 వేల రూపాయల నగదును అందజేశాడు. కష్టకాలంలో ఉన్నటువంటి చిన్ననాటి మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన రాజును స్థానికులు పలువురు అభినందిస్తున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నటువంటి సాదే రాజు ని స్నేహితులందరూ ప్రశంసించారు. అనారోగ్యంతో ఉన్నటువంటి తన స్నేహితుడి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాజు చేసిన సహాయం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# యువ న్యాయవాది దారుణ హత్య

**– రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తం చేసిన న్యాయవాదులు**
**– సంఘీభావంగా విధులు బహిష్కరించిన దమ్మపేట న్యాయవాదులు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువ న్యాయవాది పూజారి ఎల్లయ్య ని సోమవారం అర్ధరాత్రి కొందరు వ్యక్తులు దారుణంగా హతమార్చిన ఘటన కలకలం రేపింది, ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు,దీనికి సంగిభావంగా దమ్మపేట న్యాయవాదులు విధులు బహిష్కరించారు, ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గొంది మురళి మోహన్ ,జెనరల్ సెక్రటరీ లక్కినేని నరేంద్ర ,వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ ,మరియు సీనియర్ న్యాయవాది అడమ్స్,సంధ్య రాణి,భవాని కృష్ణ,దర్గావలి,బాలరాజు,ఉదయ్,అప్పారావు ,శ్వేత తదితరులు పాల్గొన్నారు

# రేపు అమ్రాబాద్ కి రానున్న వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

**– నియోజకవర్గ రైతులు తమ సమస్యలను విన్నవించుకోవాలని పిలుపు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి గురువారం పర్యటించనున్నారు. అమ్రాబాద్ మండల కేంద్రంలోని ఎంకే గార్డెన్ లో నిర్వహించే "భూ సమస్యల సదస్సు" లో పాల్గొని రైతుల సమస్యలు భూభారతి చట్టంపై ఆయన చర్చించనున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ అదేవిధంగా పలు శాఖల అధికారులు కూడా పాల్గొంటారని అచ్చంపేట స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. కావున నియోజకవర్గ రైతులందరూ ఈ సదస్సుకు హాజరై తమ సమస్యలను విన్నవించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

# బదిలీపై వెళ్తున్న సిఐ శంకర్ ను సన్మానించిన బిజెపి నాయకులు

**– ఆయన సేవలు వెలకట్టలేనివి..నాగరాజు (బిజెపి)**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల సిఐ గా విధులు నిర్వహిస్తున్న శంకర్ నాయక్ గారు బదిలీ అయి కొల్లాపూర్ కు వెళుతున్న ఈ సందర్భంలో మనందరికీ కొంత బాధ ఉన్న సార్ ఇంకా ఉన్నత స్థాయిలో సేవ చేసే అవకాశాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. తమ విధుల్లో నిజాయితీ క్రమశిక్షణ ప్రజాసేవ అనే విలువలను ఎప్పుడు ముందుంటారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని నిజాయితీగా పరిష్కారం చూపడంలో వారు చూపిన కృషి నిజంగా అభినందనీయం. మన ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజల నమ్మకాన్ని సంపాదించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పది. కావున సిఐ శంకర్ సార్ గారికి బిజెపి అమ్రాబాద్ మండల శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సార్ భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆ దేవాది దేవుడు మహా శివుడి ఆశీస్సులు మరియు మద్దిమడుగు అంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని సిఐ గారికి చిరు సన్మానం చేయడం జరిగింది.

# దిశాకమిటీ జిల్లాస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జిల్లా స్థాయి దిశాకమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా దిశాకమిటీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి  అధ్యక్షత వహించారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల అమలు విధానం వాటి ప్రగతి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని అశ్వారావుపేట నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు అభివృద్ధి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న కేంద్ర పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారుఅలాగే నియోజకవర్గంలో రహదారులు తాగునీరు గృహనిర్మాణం విద్య వైద్య సదుపాయాల అభివృద్ధి పై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులను కోరారు పోడు భూముల సమస్యలు విద్యుత్ సమస్యల పరిష్కారం ఆరోగ్యం తదితర అంశాలను ప్రస్తావించారు ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకం పారదర్శకంగా వేగంగా అమలు చేసేందుకు అధికారులు సహకరించాలని కోరారు

# ఇసుక అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరిక

**పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచన**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలో అనధికార ఇసుక తవ్వకాలను సహించబోమని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించే వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "మన ఇసుక మన వాహనం" లో రిజిస్ట్రేషన్ లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్లు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుంటూ పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులకు సూచించారు.

# రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా,: మాజీ జెడ్పిటిసి , సున్నం నాగమణి



బిఆర్ఎస్ ఎల్ పి డిప్యూటీ  ఫ్లోర్ లీడర్ ,మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు  గారు రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా  :బీ ఆర్ డి పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి(అశ్వారావుపేట నియోజకవర్గం)పరిగి మండలం రాపోల్, కాల్లాపూర్ గ్రామలలో ఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూసేకరణ కు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ అక్కడి రైతులు 15 రోజులుగా దీక్ష చేస్తున్నారు. రైతులను పరామర్శించి ,సంఘీభావం తెలిపేందుకు పరిగికి బయలుదేరిన మాజీ మంత్రి హరీష్ రావు ని, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారిని, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను అక్రమంగా గృహ నిర్బంధం చేయటం తీవ్రంగా సున్నం నాగమణి ఖండిస్తుంది.

అధికారం చేతిలో ఉన్నదని కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూములు చెరబడుతున్నదని ఆరోపిస్తున్నాను. భూసేకరణ పేరుతో  రైతులను భయభ్రాంతులను చేస్తుంది. రైతుల తరపున బిఆర్ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది.

# రేషన్ షాప్ వినియోగదారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**– ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానికులు వినియోగదారులు**



ఎండల తీవ్రతతో ప్రజలు ఇబ్బంది పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల కు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వనుంది.

ఇందులో భాగంగానే నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో  ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ గారు వార్డుల వారిగా రేషన్ షాపులు ప్రారంభించినప్పటికీ రేషన్ షాప్ వినియోగదారులు సన్న బియ్యం తీసుకోవడానికి వస్తే కనీసం కూర్చోవడానికి త్రాగడానికి నీళ్లులు సదుపాయం కల్పించకపోవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మౌలిక సదుపాయాలను కల్పించాలని స్థానికులు, కాలనీవాసులు అడుగుతున్నారు.

# ధర్పల్లి లో నిర్మిస్తున్న ఆసుపత్రి పనులు తొందరగా  పూర్తిచేయాలీ...

**– జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ధర్పల్లి మండల కేంద్రంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ధర్పల్లి లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముప్పై పడకల ఆసుపత్రి గా ఉండే దానిని ఇప్పుడు  వంద పడకల ఆసుపత్రికి పెంచుతూ ఏరియా ఆసుపత్రిగా ప్రభుత్వం అప్డేట్ చేసిన విషయం మీకు తెలిసింది బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు ఈ కార్యక్రమంలో ధర్పల్లి ఎంఆర్ఓ శాంత, ఆర్ఐ రాజేశ్వర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# టైగర్ సఫారీ సందర్శకులకు కనిపించిన పెద్దపులి

**– నల్లమల అభయ అరణ్యంలో కనువిందు చేస్తున్న జంతుజాలం**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో ఉన్న జీవరాశులను మరియు ప్రకృతి అందాలను వీక్షించడానికి తెలంగాణ టూరిజం అటవీశాఖ వారు ఏర్పాటు చేసిన టైగర్ సఫారీ కి బుధవారం ఉదయం గుండం ప్రాంతంలో పెద్దపులి కనిపించి సందర్శకులకు కనువిందు చేసింది. ప్రకృతి అందాలను వీక్షించడానికి వచ్చిన వారికి పెద్దపులి కనిపించడంతో పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పర్యాటకుల కోసం అప్పాపూర్ చౌరస్తా దగ్గర మహిళలకు బాత్రూమ్స్ సదుపాయం, మంచినీటి సదుపాయం మరియు వేయిటింగ్ హాల్ సౌకర్యం కల్పించాలని సందర్శకులు అటవీ శాఖ అధికారులను కోరుతున్నారు. సందర్శకులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తే తెలంగాణ టూరిజన్నీ మరింత అభివృద్ధి చేయవచ్చు అని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# స్వయం ఉపాధి వైపు యువత...

**– జై సి రెడ్డి చికెన్ షాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్...**
**– ప్రభుత్వ పథకాలతో వ్యాపార రంగంలో యువత ముందుకు రావాలి...**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధి రాయదుర్గం గ్రామంలో నూతనంగా ప్రారంభమైన "జై సి రెడ్డి చికెన్ షాప్" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై షాప్‌ను ప్రారంభించారు. సామ్రాట్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వ్యాపార కేంద్రం స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించనుంది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత ఉద్యోగాలకే పరిమితం కాకుండా స్వయం ఉపాధి వైపు దృష్టి సారించాలని సూచించారు. చిన్న స్థాయి వ్యాపారాల ద్వారా కూడా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు. కష్టపడి, క్రమశిక్షణతో పని చేస్తే వ్యాపారంలో విజయాన్ని సాధించడం సాధ్యమని అన్నారు. ముఖ్యంగా ఆహార సంబంధిత వ్యాపారాల్లో పరిశుభ్రత, నాణ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని దృష్టిలో




ఉంచుకుని నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తేనే దీర్ఘకాలంలో మంచి గుర్తింపు వస్తుందని చెప్పారు. సమయపాలనతో పాటు సేవా భావం ఉంటే కస్టమర్ల విశ్వాసం పెరుగుతుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకుంటే యువత ఆర్థికంగా బలపడుతుందని, మరింత మంది యువకులు వ్యాపార రంగంలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు స్వామి గౌడ్, నరేందర్ ముదిరాజ్, నరేందర్ గౌడ్, శ్యామ్ యాదవ్, శేఖర్, ప్రకాశ్ నాయక్, దుర్గా రామ్, శ్రీశైలం తదితరులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.
4

# కేసులు పెట్టి భయపెట్టాలనే కుట్రలు చట్టపరంగా ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్..

మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై, తనపై నమోదు చేసిన అసత్య, అక్రమ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు సమాధానంగా లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ్ తో కలిసి మియాపూర్ సీఐకి అధికారిక రిప్లై లెటర్ సమర్పించారు. అదేవిధంగా, ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ లీగల్ టీమ్ హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకుసమర్పించింది. ఈ సందర్భంగా రవి యాదవ్ ధీటుగా స్పందిస్తూ ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది. ఒక్క కేసు పెడితేభయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం!"మేము భయపడే వాళ్లం కాదు చట్టపరంగా కూడా, ప్రజల మధ్య కూడా పోరాటం



కొనసాగుతుంది రవి యాదవ్ కి అండగా నిలుస్తూ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్, వాలా హరీష్ రావు, ఎర్రబెల్లి సతీష్ రావు, నవతా రెడ్డి,



గోపురాజు శ్రీనివాస్ రావు, నిమ్మల రామకృష్ణ గౌడ్, రోజా, కిరణ్, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఆర్. కార్తికేయ, అలావుద్దీన్ పటేల్, సురేష్ యాదవ్, శ్రీకాంత్, సంగారెడ్డి, షేక్ జమీర్, శివరాజ్ ముదిరాజ్, మల్లేష్, గణేష్ రెడ్డి, మజిత్, సంతోష్ నాయుడు, ముజీబ్, శ్రీనివాస్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నుంచి విముక్తి కలిగించిన బాణాల సర్పంచ్

**– హర్షం వ్యక్తం చేస్తున్న యువకులు, గ్రామస్తులు**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలంలోని బాణాల గ్రామంలో కోతుల బెడద నుంచి విముక్తి కలిగించేందుకు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామ సర్పంచ్ దేశ్యా నాయక్ కోతులను పట్టే వారిని రప్పించి కోతులను అడవి తరలించే ప్రయత్నం చేశారు. కోతులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో బోన్లను ఏర్పాటు చేసి ఆ బోనుల్లో కోతులను బంధించి వాటిని సురక్షితంగా అడవిలోకి పంపారు. కోతులు చాలా రోజులుగా ఊరిలో ఇండ్ల మధ్యలో తిరుగుతూ ఇళ్లలోకి చొరబడి ఆహారం ఎత్తుకెళ్లడం చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేయడం అలాగే పంట పొలాల్లో తిరుగుతూ పంటలను నాశనం చేస్తూ రైతులకు చాలా నష్టం చేకూరు వస్తున్నాయని దీంతో గ్రామస్తులు బయటికి రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు అనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ అభివృద్ధిపై దృష్టి సాధించిన సర్పంచ్ కోతులను తరలించి కార్యక్రమం చేపట్టడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా గ్రామ యువత సర్పంచ్ దేశ్యా నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంధి...బండి రమేష్

సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని పేద ప్రజల పక్షాన నిలబడుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. బుధవారం అయన స్థానిక నాయకులతో కలిసి అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రజలు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. మైసమ్మ చెరువు పరిసర ప్రభుత్వాలను ఆయన పరిశీలించారు. మైసమ్మ చెరువు పూడ్చి కబ్జా చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు పూడ్చివేతకు కారకులైన వారితోనే తిరిగి అక్కడ పోసిన మట్టిని తరలించేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .గత పాలకుల



హయాంలో చాలా వరకు చెరువులు కనుమరుగయ్యాయని తిరిగి వాటిని పునరుద్ధరించేందుకు హైడ్రాధికారులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చెరువులో గుర్రపు డెక్కను తొలగించి దోమల సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. బస్తీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని దీన్ని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి



పనులు నిరంతరం కొనసాగుతాయని నిధులకు ఎలాంటి లోటు లేదని రమేష్ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, విటల్ రెడ్డి ,బర్కత్ అలీ ,జమీర్ ,మస్తాన్ రెడ్డి , వాజిద్ పాషా, సఫీ ,మున్నూర్ ,దినేష్ ,సుధా, గంధము రాజు, లక్ష్మణ్ ,ఇమ్రాన్ , సోను, సఫీ , మొయినుద్దీన్, సుంకన్న ,కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 10 న ఆయుష్ మెగా ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం..



కామారెడ్డి పట్టణం పరిధిలో ఎన్జీవోస్ కాలనీలో ఈ నెల 10న ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు 14వ వార్డ్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత తెలిపారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆయుష్ దినోత్సవం వేడుకలు ఎన్జీవోస్ కాలనీలో ఆయుష్ కార్యాలయం ఆవరణలో ఉచిత మెగా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా హోమియోపతి, ఆయుర్వేదం, యునాని పరీక్షలు జరుపనున్నట్లు తెలిపారు. ఉదయం 6:30 గంటల నుంచి 7:30 గంటల వరకు యోగా నిర్వహణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కామారెడ్డి పట్టణ ప్రజలు, 14వ వార్డ్ ప్రజలు హోమియో పతి, యునని, ఆయుర్వేద పరీక్షలకు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగవాన్, వైద్య అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి, ఆయుర్వేద, యునాని, యోగా డాక్టర్స్ డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జునేద్ బేగం, డాక్టర్ విజయ, డాక్టర్ దేవయ్య, ఫార్మసిస్ట్ కిషోర్, యోగా మాస్టర్ బాల్ లింగం పాల్గొన్నారు.

# నర్సింహులపేట మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరికల జోష్



**– టిఆర్పి ఆశయాలకు ఆకర్షితులై భారీగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు**

నర్సింహులపేట మండల కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన చేరికల కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. మండల అధ్యక్షులు ఐల సాయి కుమార్ నాయకత్వంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టిఆర్పిలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్ (ఐలేష్), జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సంతోష్ హాజరై కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ, టిఆర్పి పార్టీ బీసీల హక్కుల సాధనకు కట్టుబడి ఉందని తెలిపారు. బీసీలకు నిజమైన రాజ్యాధికారం రావాలంటే టిఆర్పిని



బలపరచాలని పిలుపునిచ్చారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ ఆశయాలు, ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని నాయకులు సూచించారుఈ కార్యక్రమంలో దంతాలపల్లి మండల అధ్యక్షులు కొండ వెంకన్న యాదవ్, నర్సింహులపేట మండల ప్రధాన కార్యదర్శి కొండ వెంకన్న యాదవ్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149